YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
11

# తెలుగు పరిశోధన పద్ధతులు – విశ్లేషణ

**నాగావరపు లీల పద్మజ**
II బి యసి కంప్యూటర్ సైన్స్
డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల
మైలవరం, ఎన్ టి ఆర్ జిల్లా, సెల్: 738233449



**1.o. ఉపోద్ఘాతం;**

పరిశోధన అంటే అన్వేషించడం, వెతకడం అనే అర్థాలు ఉన్నాయి. Rearch అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా పరిశోధన అన్న పదం స్థిరపడింది.ఒక విషయాన్ని గురించి సమగ్రంగాను, నిశితంగానూ చేసే అన్వేషణా ప్రయత్నం అని చెప్పావచ్చు. సత్యాన్ని తెలుసుకోవాలనే బలమైన ఆకాంక్ష పరిశోధనగా పరిణమిస్తుంది. తెలియని విషయం ఎదురైనప్పుడు దాన్ని గురించి తెలుసుకోవాలనే కుతూహలం కలుగుతుంది.

**2.o. పరిశోధనా స్వరూపం:**

పరిశోదన తత్వం అనేడి భావన మనకు ఎప్పటి నుండో ఉన్న పరిశోదన ఒక ప్రక్రియగా ఆకృతి దాల్చి తెలుగులోకి ప్రవేశించడం ఆదునిక కాలంలో అంటే విశ్వవిద్యాలయాల ఆవిర్భావంతో జరిగింది. మేదోపరమైన ఆలోచనలు ఉపయోగపడువతాయి కానీ సాహిత్యం ఆలోచనలు సంఘ శ్రేయస్సుకు, విశేషలను వెలికితీసే సాధనంగా నూతాన సిద్ధంత సూత్రాలు ప్రతిపాదించే సాధనంగా పరిశోధన గోచరిస్తాయి. ఫలితాలను పుస్తకాలుగా ప్రచురిస్తున్నారు.

ఐదు వేలమంది పరిశోధన రికార్డు చేయబడితే వారిలో ముప్పావు శాతం మంది పరిశోధన జీవితాలూ సాహిత్యవ్యాసంగానికి స్వస్తి చెప్పినవారే. ఒక స్పష్టమైన రీతిలో దేశకాల సాహిత్య స్థితుల్ని దృష్టిలో ఉంచుకొని ఒక క్రమం పద్ధతిలో ఎందుకు? ఏమిటి? అన్న ప్రశ్నాలకు తర్కంతో శాస్త్రీయంగా సమాధానాలు వెతకడం పరిశోధన పరమార్థం నేటి తెలుగు శాఖలో పరిశోదన పద్ధతులు విశేషణ ప్రభావాన్ని చూపించయి.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY - OPEN ACCESS JOURNAL FOR COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony, Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

పురాణాలపై విస్తారంగా పరిశోధనలు జరిగాయి. వివిధ ప్రాంతలల్లో జరిగే జాతరలు వాటి విశిష్టతలు, గిరిజన కథలు, కళలు జాతీయలు ఎన్నో జానపద పరిశోదనకు దారి చూపించాయి.

**3.ం. విమర్శ :**

పరిశోధన, విమర్శ ఒక్కోదశలో విడదీయరానంత సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తుంది. విమర్శ-పరిశోధనలో మంచి చెడులను విప్పి చెబుతుంది. పరిశోధన ఫలితాలకు విస్తృతమైన ప్రచారం కల్పిస్తున్నది. వివిధ ఆకరాల ద్వార పరిశోధన సమస్యకు కూలంకుషంగా పరిశీలించి పరిష్కార మార్గాన్ని కనుగొనడం పరిశోధన. పరిశోధన ఒక క్రమ పద్దతిలో జరగాలి.

**4.ం. శాస్త్ర గ్రంధాల మీద కృషి:**

వ్యాకరణం, భాష, చందోకార ఆవతరణ వికాసాల మీద అంతర్గత అంశాల పరిణామాలు స్వరూపం స్వభావాల మీద తత్సంబంధ గ్రంథంల మీద పరిశోధనపై ప్రత్యేక దృష్టి ప్రసరింపచేస్తారు. భద్రిరాజు కృష్ణ మూర్తి ఇండియాలో బాషాశాస్త్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. తెలుగు భాషాంశాలకు చెందిన అనేక అంశాలనూ పాశ్చత్య భాష సిద్దాంతాలతో తులనాత్మక పరిశోధనలు చేసారు.

**5.ం. జానపద వాఙ్మయం ;**

**జానపద వాఙ్మయంపై 1956లో బీ, రామరాజు గారు, శత**క వాఙ్మయంపై 1965లో కె. గోపాల కృష్ణయ్య, నాటక వికాసంపై 1961లో పి .యస్ ఆర్ అప్పారావు, ప్రబంధ వాఙ్మయ వికాసం పై 1966లో పల్లే దర్గయ్య, నన్నయ నుండి నేటి దాకా వచ్చిన వచన పరిణమ రీతు పై 1964లో ఎం కులిశేకర్ రావు ఆధునిక కవితలుపై డా. సి నా రె, 1977లో పోరంకి దక్షిణముర్తి సాహిత్య విమర్శ పైన, 1973 లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలయంలో కొలకలూరి ఇనాక్, 1957లో ఆంధ్ర విశ్వవిద్యాలయాం నుండి ఎస్ వి జోగారావు పరిశోదనలు చేసారు.

**6.ం. జానపద విజ్ఞానం :**

జానపద విజ్ఞానంలో దాదాపు 250 మంది పరిశోధకులు ఎం ఫిల్, పి హెచ్ డి పట్టా కోసం సిద్దాంత వ్యాసాలను సమర్పించారు. సాహిత్య సామాజికాంశాలను జిల్లాల వారిగా, ప్రాంతాలవారిగా కూడా జానపద

పరిశీలన జరిగాయి, ప్రామాణిక గ్రంథాల రూపంలో ప్రకటించారు. ఆర్ వి ఎస్ సుందరం పి హెచ్ డి కన్న ఉన్నతమైన డి.లిట్ పట్టా గ్రహించారు. తెలుగులో వీరగాథా కవిత్వం (1969) పై తంగిరాలు సుబ్బారావు గొప్ప పరిశోధన చేసారు. నామని కృష్ణకుమారి తెలుగు జానపద గేయ గాథాలను (1970) రచించారు.

**7.౦. తెలుగులోని వివిధాంశాలను గుర్తించడం:**

ప్రాచీన ఆధునిక కవిత్వంలో నవల, నాటక, కథ, వంటి వివిధ జానపద ప్రక్రియ అంశాలను పరిశోధనాత్మకగా ఎందరో ఎన్నుకొని విశ్లేషించారు. తెలుగుపై ఇంగ్లీష్ ప్రభావం కొత్తపల్లి వీరభద్రరావు (1956) తెలంగాణ సాహిత్య కార్యక్రమాలు బన్న ఐలయ్య (1994) ఆధునిక కవిత్వంలో వస్తు కవిత నందిని సిద్ధరెడ్డి (1986). తెలుగు నవల పై తెలంగాణ విమోచనోద్యమ ప్రభావం పి వరవరావు (1981) తెలుగు నవల నాగరంజని (1990) తెలుగు సినిమా ప్రభావం - పరిణామాలు పి ఎస్ పరిబ్రహ్మ శాస్త్రి (1973 ), రాసిన గ్రంథాలనూ ప్రముఖముగా చెప్పవచ్చు.

**8.౦. జానపద సాహిత్యం లో హాస్యం:**

జానపద సాహిత్యం హాస్యం ప్రధానంగా పోషించబడుతుంది. ప్రతి మాటలో పాటలో వ్యగ్యం ప్రతిధ్వనిస్తుంది. పాత జ్ఞాపకాలు కొంత తృప్తినిస్తుంది. బావమరిది పాటలు, వదిన మరదళ్ళ పాటలు నలుగు పాటలు, నాగవల్లి పాటలు, తలుపు దగ్గర పాటలు, అలక పాటలు, పాన్పు పాటలు, వరి నాట్లు పాటలు , పల్లెలోని ప్రతి అంశం జానపద సాహిత్యంలో దొరుకుతుంది.

**9.౦. ముగింపు :**

తెలుగు మాట్లాడే ప్రజలు మిగతా భాషలకన్నా వైవిధ్య భరితంగా జీవిస్తారు. సంస్కృతి సంప్రదాయాల ప్రభావం వల్ల అనేక ఆచారాలు ఆవిర్భవించాయి. వీటిపై ఎన్నో పరిశోధనలు జరిగాయి, ఇంక ఎన్నో పరిశోధనలు జరగవలసి ఉంది . వాగ్రూప వాఙ్మయం లిఖిత రూపానికి మరే క్రమములో ఎన్నో అంశాలు వ్యవహారంలోకి రావు, తాళ పత్ర గ్రంథాల్లో నిక్షిప్తం చేయబడిన సమాచారం శిధిలమై కాలగర్భంలో కలిసిపోయింది . ఎన్నో శిల శాసనాలను పట్టించ్చుకునే నాథుడే లేదు. ఎంతో విలువైన సాహిత్య సంపద వెలికి తీయవలసిన బాధ్యత భావి పరిశోధకులపై ఉంది.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,

**10.ం. ఆధార గ్రంథాలు :**

1. తెలుగు పొడుపు కథలు – ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి తెలుగు అకాడమి, హైదరాబాదు - 2012
2. శ్రీ దేవర కొండ బాల గంగాధర తిలక్ కవిత్యం- కథ సాహిత్యం, డా. పై. కామేశ్వరి తెలుగు అకాడమీ హైదరాబాదు-2012
3. మహాభారతం మానవేతర పాత్రలు డా. పి వాణి తెలుగు అకాడమి, హైదరాబాదు - 2012
4. తెలుగు పరిశోధన – ఆచార్య వెలుదండ నిత్యానందరావు తెలుగు అకాడమి, హైదరాబాదు - 201 2
5. మేము సైతం – కథ సంకలనం, తెలుగు అకాడమి, హైదరాబాదు - 2012